21_08_2020

అమరావతి

# కోవిడ్ ఆస్పత్రుల సంఖ్య 138 నుంచి 287కు పెంపు

కోవిడ్ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, వైద్యులు పూర్తిస్థాయిలో అందుబాటులోకి

కోవిడ్ కార్యక్రమాల్లో తాత్కాలికంగా నియమిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు పెంపు

అందిస్తున్న సేవలకు అనుగుణంగా కోవిడ్ ఆస్పత్రులకు రేటింగ్

పారిశుద్ధ్యం బాగుండాలి, చికిత్స పొందుతున్న వారికి మంచి భోజనం

సమర్థవంతంగా కోవిడ్ కాల్ సెంటర్‌లు, హెల్ప్‌డెస్క్‌లు

ఆరోగ్యశ్రీ కింద వచ్చే పేషెంట్లకు అత్యుత్తమ సేవలు

ట్రీట్ మెంట్‌చేయకుండా అనవసరంగా రిఫర్ చేస్తే చర్యలు

కోవిడ్-19 నివారణపై సమీక్షలో సీఎం శ్రీ వైయస్ జగన్ ఆదేశాలు

అమరావతి : సమావేశంలో సీఎం శ్రీ వైయస్ జగన్ ఇంకా ఏమన్నారంటే..:

అన్ని కోవిడ్ ఆస్పత్రులలో పూర్తి స్థాయిలో వైద్యులు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండాలి.

రోగులకు ప్రతి చోటా సంతృప్తికర స్థాయిలో సేవలు అందాలి.

కోవిడ్ ఆస్పత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలకు అనుగుణంగా వాటికి రేటింగ్ ఇవ్వాలి

అన్ని ఆస్పత్రులలో వైద్య ప్రమాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.

ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యం బాగుండాలి.

కోవిడ్ ఆస్పత్రుల్లో పని చేస్తున్న తాత్కాలిక పారిశుద్ధ్య సిబ్బందికి వేతనాలు పెంచాలి.

చికిత్స పొందుతున్న వారికి మంచి భోజనం అందాలి.

ఇప్పుడు తీసుకున్న 287 ఆస్పత్రుల్లో అన్ని రకాల సదుపాయాలు, సరైన సంఖ్యలో వైద్యులు, సిబ్బంది సంతృప్తికర స్థాయిలో ఉండాలి.

ఆ మేరకు వీలైనంత త్వరగా నియామకాలు పూర్తి చేయాలి.

అవి లేకపోతే కోవిడ్ సోకిన వారికి సరైన సేవలు అందించలేం.

నిరంతరంగా ఆస్పత్రుల్లో ప్రమాణాలను పర్యవేక్షించాలి

హోం క్వారంటైన్‌లో ఉన్న వారికి సేవలు సక్రమంగా అందాలన్న సీఎం.

మందులు ఇవ్వడం, చికిత్స అందించడంతో పాటు, వారి సందేహాలకు ఎప్పటికప్పుడు సమాధానాలు ఇచ్చే వ్యవస్థ సక్రమంగా ఇవ్వాలి.

ఇవే కాకుండా కోవిడ్ వస్తే ఏం చేయాలి? ఎవరికి ఫోన్ చేయాలి? ఎక్కడికి వెళ్లాలి? ఎవరిని కలవాలి? అన్న వాటిపై బాగా ప్రచారం చేయాలి

ప్రతి రోజూ ఈ అంశాలను పర్యవేక్షిస్తే నాణ్యమైన సేవలు అందుతాయి:

## రిఫరల్ ప్రోటోకాల్:

ఆరోగ్యశ్రీ కింద వచ్చే పేషెంట్లకు అత్యుత్తమ సేవలు అందాలి.

మనమే ఆస్పత్రులకు వెళ్లినప్పుడు ఎలాంటి సేవలు కోరుకుంటామో ఆ విధానాలు కచ్చితంగా అమలు కావాలి.

అన్ని చోట్ల రిఫరల్ ప్రోటోకాల్ చాలా స్పష్టంగా ఉండాలి.

విలేజ్, వార్డు క్లినిక్స్ నుంచి ఆ ప్రోటోకాల్ అమలు జరగాలి.

ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవల సమాచారంతో పాటు, ఏవైనా ఫిర్యాదులు చేసేందుకు ఒక కాల్ సెంటర్ నంబర్ పెట్టాలి,

అన్ని ఆరోగ్యశ్రీ ఆస్పత్రుల్లో ఆ బోర్డులు తప్పనిసరిగా ఉండాలి.

పేషెంట్‌ను ట్రీట్ చేయకుండా, అనవసరంగా రిఫర్ చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామనే విషయాన్ని చెప్పాలి.

## హెల్ప్ డెస్క్ లు:

ఆస్పత్రుల్లో హెల్ప్ డెస్క్‌లు మరింత సమర్థంగా పని చేయాలి

రోగికి పూర్తి సమాచారం ఇవ్వడంతో పాటు, వారికి తగిన వైద్య సేవలు అందేలా ఆరోగ్యమిత్ర హెల్ప్ డెస్క్‌లు పని చేయాలి

ఆరోగ్య ఆసరా పథకం సక్రమంగా అమలు అయ్యేలా కూడా ఈ హెల్ప్ డెస్క్‌లు చూడాలి

రోగి ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే రోజునే, వైద్యులు వారికి సూచించినంత కాలం ఆర్థిక సహాయం అందించేలా ఈ డెస్క్‌లు పని చేయాలి

ఆస్పత్రుల్లో ప్రసవం తర్వాత తల్లీ, బిడ్డ ఇంటికి వెళ్లేటప్పుడు వారికి ఆర్థిక సహాయం అందించడంలో కూడా హెల్ప్ డెస్క్‌లు పని చేయాలి.

ఆస్పత్రి నుంచి తల్లి, బిడ్డ డిశ్చార్జి అవుతున్నప్పుడే డబ్బులు వారి అకౌంట్లో పడాలి

కాగా, సమావేశంలో అధికారులు వెల్లడించిన వివరాలు:

ప్లాస్మా థెరపీ కూడా కొనసాగుతోంది. ఎక్కడా నెగటివ్ ఫలితం రాలేదు.

ఆస్పత్రికి వస్తున్న రోగులకు పూర్తి సేవలు అందిస్తున్నాము.

ఒక వేళ ఆ ఆస్పత్రిలో ఒక సదుపాయం లేకపోతే, మరో ఆస్పత్రికి పంపిస్తున్నప్పుడు, అన్నీ చెక్ చేస్తున్నాము.

రెఫరల్ ఆస్పత్రికి పంపించినప్పుడు, అడ్మిషన్ ప్రక్రియ లేకుండా నేరుగా వైద్యం అందుతోంది.

## కోవిడ్ వివరాలు:

దేశ వ్యాప్తంగా మరణాల రేటు 1.9 శాతం కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 0.9 శాతం

ఏపీలో గణనీయంగా పెరిగిన (72.29 శాతం) రికవరీ శాతం

ప్రతి మిలియన్‌కు 57,581 మందికి పరీక్షలు

శ్రీకాకుళంలో అత్యధికంగా ప్రతి మిలియన్‌కు 87,754 మందికి పరీక్షలు

కోవిడ్ విస్తరణ, వైరస్ నిరోధకంపై నాలుగు జిల్లాల్లో ప్రత్యేక సర్వే

అనంతపురం, తూర్పు గోదావరి, కృష్ణా, నెల్లూరు జిల్లాల్లో సర్వే

నమోదవుతున్న కేసుల్లో కోవిడ్ లక్షణాలు కనిపించని వ్యక్తుల్లో అనంతపురంలో 99.5 శాతం, తూర్పుగోదావరి 92.8 శాతం, కృష్ణాలో 99.4 శాతం, నెల్లూరులో 96.1 శాతం

కోవిడ్ కారణంగా మరణించిన వారిలో 71.66 శాతం పురుషులు, 28.34 శాతం మహిళలు

ఆసుపత్రికి రావడం ఆలస్యమైన కేసుల్లోనే మరణాల శాతం ఎక్కువగా ఉంది

క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్‌తో పాటు, వైద్య ఆరోగ్య శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు హాజరు.